# భూత భవనం

ప్రకృతిలో మనకు తెలియని అతీత శక్తులెన్నో ఉన్నాయి. ప్రపంచంలో ఇంతవరకు ఏ శాస్త్రజ్ఞుడు వీటి ఉనికికి సైంటిఫిక్ రీజనింగ్ ఇవ్వలేకపోయారు. లీసెస్టర్ షైర్ లోని బోస్వర్త్ హాల్ ఇటువంటి శక్తులకు ఎంతో పేరు పొందింది. దాదాపు గత మూడు వందల సంవత్సరాలుగా ఈ భవనం యజమానురాలి ఆత్మ ఏదో శాపానికి గురైనట్లుగా ఈ భవనంలో సంచరిస్తున్నది. ఇదిలా ఉండగా ఈభవనంలోనే ఉన్న చర్చి ఫ్లోర్ మీద ఏర్పడిన మరక గత మూడు వందల సంవత్సరాలుగా తాజాగా కనిపిస్తూనే ఉంది.

1649 వ సంవత్సరం...

గ్రేట్ బ్రిటన్‌కు చెందిన కింగ్ ఛార్లెస్ 1ను శిరచ్ఛేదంచేసి క్రాంవెల్ అధికారాన్ని చేజిక్కించుకున్నాడు. అతడి దళాలు రాజ్యమంతటా విరుచుకుపడి మరణించిన కింగ్ మద్దతుదారులను వెతికి పట్టుకొని వధించటం మొదలు పెట్టారు.

అది జోస్వర్త్ హాల్లోని చర్చి...

రకరకాల దీపకాంతులతో చర్చి లోపల భాగం దేదీప్యమానంగా వెలుగుతున్నది.

అసంఖ్యాకమైన జనసమూహం ప్రార్థనల కోసం చర్చిలో సమావేశమయ్యారు.


ఆ కాథలిక్ చర్చి ప్రీస్టు ప్రశాంత గంభీర వదనంతో ప్రార్థన చేస్తున్నాడు.

వీధిలో దూరంగా కలకలం...

గుర్రపుడెక్కల చప్పుడు, గుర్రాల సకిలింపులతో వీధిలో ధూళి మేఘాలు చెలరేగాయి.

ధగేల్‌మంటున్న విమ్ముకత్తుల రాపిడితో పాటు, మరణిస్తున్నవారి ఆక్రందనలు స్పష్టంగా చర్చిలోకి వినిపిస్తున్నాయి...

చర్చిలోని భక్తుల ముఖాల్లో భయాందోళనలు...



# మహావాది హనుమంతరాయలు

విఘ్నంగా ఒకరి నొకరు తోసుకుంటూ, భక్తులు కదలటం ప్రారంభించారు.

ఈ అవాంతరానికి ప్రీస్టు చదువుతున్న ప్రార్థన ఒక్క క్షణం ఆపి జనసమూహం వంక చూసాడు. భయభ్రాంతులైన భక్తులు చిరుకైర టాల్లా ... సురక్షిత స్థానాలకు కదలబోతున్నారు. కాని అప్పటికే సమయం మించిపోయింది...

దీర్ఘకర వాలాలతో సైనికులు వేగంగా చర్చిలోకి దూసుకువచ్చారు. ప్రవేశద్వారాన్ని సమీపిస్తున్న ఒక మహిళ భయంతో కెవ్వున కేక పెట్టింది. ముందుకు చొచ్చుకు వచ్చిన ఒక సైనికుడు

## GHOST STORY

తన నిశితకరవాలాన్ని ఆమె కంఠం కేసి విసిరాడు. అతడి గురి తప్పలేదు. తెగి పోయిన ఆ మహిళ తల రక్తపు జల్లులు కురిపిస్తూ వెనక ఉన్న భక్తుల మీద పడిపోయింది. మరో సైనికుడు తనకు ఎదురు వచ్చిన వాళ్ళ నెల్లా కత్తితో ఎడాపెడా నరకాడు. హాహాకారాలు, ఏడుపులతో చర్చి మార్మోగిపోయింది. కుప్పలు కుప్పలుగా నరకబడిన పీనుగు పెంటలతో పాటు, రక్తపు మడుగులతో చర్చి నేల జిగటగా, భీభత్సంగా తయారైంది.

తన కళ్ళముందు జరుగుతున్న ఘోర హత్యాకాండకు ప్రీస్టు చలించి పోయాడు.

"బిడ్డలారా! దైవప్రార్థనలో నిమగ్నులైన వారిని హతమార్చటం మహాపాపం!... దయవేసి మీ క్రూరత్వాన్ని విరమించండి" దీనంగా సైనికులకు విజ్ఞప్తి చేసాడు.

రక్త పిపాసులైన క్రాంవెల్ సైనికులకు ఆ మాటలు రుచించలేదు. ఆవేశంతో ఇద్దరు ముగ్గురు సైనికులు ప్రీస్టు నిలబడి ఉన్న మెట్ల వైపుకు పరుగెత్తారు. దైవాన్ని స్మరిస్తున్న ప్రీస్టు నిశ్చలంగా అలాగే నిలబడ్డాడు. సైనికులు అతడ్ని సమీపించి కసిగా కత్తులను అతడి శరీరంలోకి దించారు. అతడి పవిత్రతారక్తధారలు మెట్లమీదగా ప్రవహించాయి. ప్రీస్టు లిగత జీవుడయ్యాడు. ఈ సంఘటన జరిగి దాదాపు మూడొందల సంవత్సరాలు కావస్తున్నా, మెట్ల మీద మరకలు ఇప్పటికీ తాజాగానే కనిపిస్తున్నాయి...

కొద్ది సంవత్సరాల తరువాత...

ఆ భవన యజమానురాలైన లేడీ లిస్గార్ పనిమనిషి మరణశయ్య మీద ఉంది. ప్రొటెస్టెంట్ మతానికి చెందిన 'లేడీలిస్గార్' రోమన్ కేథలిక్స్‌ను తీవ్రంగా ద్వేషించేది. పనిమనిషి మరణ సమయంలో జరపవలసిన కార్యక్రమాలను గురించి ఒక రోమన్ కేథలిక్ ప్రీస్టు ఆభవనానికి విచ్చేసాడు. అయితే రోమన్ కేథలిక్స్‌ను ద్వేషించే లేడీలిస్గార్ అతడ్ని లోపలికి రానివ్వలేదు. దాంతో పనిమనిషికి జరగవలసిన అంత్యక్రియలు ఆగిపోయాయి. ఈ కారణంతో ప్రపంచం అంతమయ్యే రోజు వరకు లేడీ లిస్గార్ తన భవనంలో భూతరూపంలో మారి ఇప్పటికీ బోస్వర్త్ హాల్లో సంచరిస్తూనే ఉంది.

ఇరవైయవ శతాబ్దం ప్రారంభమైంది...

బోస్వర్త్ హాల్లో మాక్స్‌వెల్ కుటుంబం నివసించసాగింది. ఈ కుటుంబసభ్యులు లేడీ లిస్గార్ భూతాన్ని ఎన్నోసార్లు చూసారు. ఒకసారి శ్రీమతి కాన్‌స్టబుల్ మాక్స్‌వెల్ కు తీవ్రంగా జబ్బుచేసి మంచం పట్టింది. ఈ సందర్భంలో రోగిని కనిపెట్టుకొని ఉండటానికి ఒక డాక్టరును పిలి పించారు. అర్థరాత్రి దాటేదాక అతడు రోగి పక్కనే ఉండి తరువాత నిద్రించటానికి తన గదిలోకి బయలుదేరాడు. బెడ్‌రూమ్‌కు దారి తీసే మెట్లు ఎక్కుతుండగా డాక్టరుకు ఒక అందమైన స్త్రీ కనిపించింది. ఎంతో పురాతన కాలానికి చెందిన దుస్తులను ఆమె ధరించింది. డాక్టరు మర్యాదపూర్వకంగా పక్కకు తొలిగి, ఆమెకు దారి ఇచ్చి గుడ్‌నైట్ చెప్పాడు. అయితే ఆ స్త్రీ మౌనంగా వెళ్ళి పోయింది. ఆమె వింత ప్రవర్తనకు ఆశ్చర్యపడ్డ డాక్టరు తెల్లవారిన తరువాత ఆసంగతి మాక్స్‌వెల్ కుటుంబానికి తెలియజేసాడు. వారు డాక్టరుకు లేడీ లిస్గార్ భూతాన్ని గురించి చెప్పారు. దాంతో డాక్టరుకు రాత్రి తాను భూతాన్ని చూసినట్లుగా అర్థమైంది. ఆ సంఘటనకు భయకంపితుడైన డాక్టరు అక్కడ ఒక్క క్షణం కూడ ఉండకుండా బయటపడ్డాడు.

బోస్వర్త్ హాల్లో నివసిస్తున్న జనం చాలామందికి రాత్రిపూట పెద్దపెద్ద మూలుగులు వినిపించేవి. తెలియని అదృశ్య శక్తి ఏదో నిద్రిస్తున్న అతిథులను మంచాల మీద నుండి కిందకు తోసేసేది. దీనికి కారణం ఏమిటో ఎవరికీ తెలియదు.



## నమ్మండి — నమ్మకపొండి

ఉగాండాలో 'పహీమర్' అనే తెగవారి పెళ్ళి చూపులు వింతగా ఉంటాయి. మనలాగే మంచి రోజు చూసి అమ్మాయి ఇంట్లో పెళ్ళి చూపులు ఏర్పాటు చేస్తారు. అయితే పెళ్ళి చూపులకు వచ్చే వరుడు ఒక కుండ నిండా పాలు తీసుకు వస్తాడు. అలంకరణలతో పెళ్ళి కూతురిని ఆ వరుని ముందు నిలబెడతారు. అప్పుడు ఆ వరుడు అమ్మాయిని చూసి "నన్ను పెళ్ళి చేసుకో" అని మూడు సార్లు అడుగుతాడు. వెంటనే ఆ అమ్మాయి ఇతడు తెచ్చిన కుండలోని పాలు తీసుకొని నోటినిండా పోసుకుని పెళ్ళి కొడుకు నచ్చితే ఆ పాలను అతని ముఖాన ఉమ్మేస్తుంది. లేదంటే పాలు మింగేసి మౌనంగా ఇంట్లోకి వెళ్ళిపోతుంది.

— రవీంద్ర

## మానవుని వేగం

1600 బి.సి.లో రథం కనిపెట్టబడినపుడు మానవుని వేగం గంటకు 5 లేక 6 మైళ్ళ నడక నుంచి గంటకు 20 మైళ్ళు అయింది. తరువాత కొన్ని శతాబ్దాల వరకు పెరుగుదల అంతగా లేదు. 1880 నాటికి ఆవిరి యంత్రం ఉపయోగంలోకి రావడం తోటే మానవుడు గంటకు 100 మైళ్ళ వేగం అందుకున్నాడు. 1938లో వాయు విమానంతో మానవుడు గంటకు 400 మైళ్ళ వేగాన్ని అందుకున్నాడు. 1960 దశాబ్దంలో రాకెటుతో 4,800 మైళ్ళ వేగం అందుకున్నాడు. ఈనాడు స్పేస్ కాప్స్యూల్స్— భూమిని గంటకు 18,000 మైళ్ళ వేగంతో చుట్టుతున్నాయి. అమెరికా అధ్యక్షుని అధీనంలో ఉన్న గ్రహాంతరవాసి వలన మనము ఇంకా మునుముందుకు పోయే రోజులు రాబోతున్నాయి.

— ముద్దా రమణమూర్తి